


అది 1969 సంవత్సరం.

ఇవ్వాళెలాగైనా ముప్పావలా పోగు చేసుకోవాలి. ఆ సిన్మా చూడాలి. అది బెంచి టిక్కెట్టు ధర. ఆ మహానటుడు భీముడు పాత్రలో నటించిన చిత్ర రాజమది. అందులో బకాసురుడు కోసం అన్నం, పిండివంటలు, మేకలు, గొర్రెలు, దున్నపోతుల మాంసంతో భోజనం సిద్ధం చేసి దున్నపోతుల బండిలో బయలుదేరి తను కూడా ఆ రాక్షసుడికి ఆహారంగా మారగల సన్నివేశంలో ఆ మహానటుడు ప్రదర్శించిన నటన నభూతోనభవిష్యతి. ఆ సిన్మా చూసిన తన స్నేహితుడు కథా కథనాన్ని వర్ణిస్తూ చెప్పినపుడు ఎలాగైనా ఆ సిన్మా చూసి తీరాలని ఉవ్విళ్ళూరాడు అభిజిత్.

తన దగ్గర అర్ధరూపాయి వుంది. మరో పావలా సంపాదించగల్గితే మాట్నీ చూడగలిగే అవకాశం వుంది. కానీ ఆ పైకం దొరికే మార్గమే


అపథంగాతోస్తోందతనికి. ఆలోచించగా మిత్రుడు నవనీత్ గుర్తొచ్చాడు. అతనిది ఆ ప్రాంతంలో ఓ కుగ్రామం. అభిజిత్ అన్నగారింట్లో వుంది డిగ్రీ చదువుకుంటుండగా, నవనీత్ పట్నంలో ఓ గది అద్దెకు తీసుకొని స్వయంపాకం చేసుకుంటూ చదువుకొనసాగిస్తున్నాడు.

నవనీత్ కుటుంబం ఆట్టే సంపన్నం కాకపోయినా, అతని ఖర్చులకు నెలనెలా వాళ్ళనాన్న దగ్గరనుంచి డబ్బు అందుతూ ఉంటుంది. ఈ రీత్యా అభిజిత్ కన్నా నవనీత్ పరిస్థితి చాలా మెరుగు. నవనీత్ పావలా ఇవ్వకపోతాడా? తాను సిన్మా చూడక పోతానా? అన్నది అభి ఆశావాదం.

కొండంత ఆవతో నవనీత్ రూంకు చేరుకున్నాడు మధ్యాహ్నానికి అభి, ఇవ్వాళే సిన్మా ఆఖర్రోజు. మాట్నీ తప్పితే నైట్ షోలకు అన్నయ్య పర్మిషన్ వుండదు. అన్నయ్యకు తెలియకుండా సిన్మా చూడాలంటే మాట్నీలే గతి. సిన్మా కోసమని డబ్బు అన్నయ్యను అడగటం కూడా జరిగే పనికాదు. అందుకే గంపెడంత ఆవతో నవనీత్ రూమ్ కొచ్చాడు అభి.

అభిచురుకైన వాడు. విద్యార్థి బృందంలో తెలివైన, కష్టపడే మనస్తత్వం వున్న వాడిగా మంచి గుర్తింపు వుందతనికి అందుకేనేమో అభిమానంగా గదిలోకి ఆహ్వానిచాడు నవనీత్. మధ్యాహ్నం ఒంటి గంటయింది. ఇక గంటన్నరలో మాట్నీ షో మొదలవుతుంది. ఎప్పుడూ ఎవ్వరి ముందు చెయ్యి చాచి అడిగిన నేపద్యం లేక పోవటంతో నవనీత్‌ను పావలా అడగాలన్న కోరిక కోరికగానే మిగిలి పోయింది. సమయం మించి పోవడంతో నిరిశతో యింటికి చేరుకున్నాడు.

బకాసురుడు కోసం భీముడు అన్నం, కూరలు, మాంసపదార్థాలు



మహిష-శకటంలో తీసుకొని రౌద్రం పెల్లు బుకుతూ వుండగా దుష్ట రాక్షస స్థావరం చేరుకొని అతనితో భీకరర యుద్ధం చేసి కడతేర్చే రసవత్తర సన్నివేశం ఊహల్లో మిగిలిపోగా ఆ సినిమా చూడాలనే అభి కోరిక అప్పటికయితే తీరకుండానే మిగిలిపోయింది.

అది 1979 సంవత్సరం

సినిమా చూడాలనే కోరిక సరిగ్గా పదేళ్ళ తరువాత తీర్చుకోగలిగాడు అభి. అప్పటికి పెళ్ళయింది. పిల్లలు కూడా. భార్య పిల్లలతో చూసిన ఆ సిన్మాను తన ఊహలోలా ఎంజాయ్ చెయ్యలేకపోయాడు. ఓ అండర్ టీన్స్ లోని విద్యార్థిగా అతను చందమామ కథల్లోని మాధుర్యంలా ఇతిహాసాన్ని ఆనందించకున్నా యవ్వనంలో అడుగిడి సంసార బంధం అంది వచ్చాక కథా వస్తువుల్లోని వీరరసపౌరాణిక నేపథ్యం రుచించలేదు.

అభిజిత ఇప్పుడు చిరుద్యోగి. ఉద్యోగంలోని బదిలీల కారణంగా రాష్ట్రంలోని విభిన్న ప్రదేశాల్లో పనిచేసే అవకాశం కలిగింది. అందరూ తెలుగు మాట్లాడే రాష్ట్రమయినా రకరకాల సంస్కృతులు, ఆచారాలు, నేపథ్యాలు పరిచయమైన స్థితి అతనికి ఏదో చెప్పలేని ఆనందాన్ని అందించేది. చిన్ననాటి ఊహానందాలు యిప్పుడు దూరమయ్యాయన్నది అతని అభియోగం.

హరీష్, అభి చిన్ననాటి మరో సహచరుడు. గోల్డెన్ స్పూన్‌తో పుట్టాడంటారందరూ. చదువుకొనే రాజుల్లో ఎప్పుడూ లాస్ట్ బెంచర్! మాస్టార్లు చెప్పే పాఠాలు వినకపోవడమే కాక, వారిని గేలిచేస్తూ, వినేవారిని విననీయకుండా కిచకిచలు, భౌభౌలు, ఊళలతో కూడిన నాద సౌందర్యాన్ని సృజన చేస్తూ అమ్మాయిల దృష్టి నాకర్షించే ప్రయత్నంలో ఎప్పుడూ తలమునకలవుతూ వుండేవాడతను. కొత్త లెక్చరర్లు హరీషంటే వాడలిపోయేవారు.

ఓ సాయంకాలం అభికి నవరంగ్ టాకీస్ సెంటర్లో కనిపించాడు హరీష్. "అభీ! నువ్వొలక్కీ ఫెలోవిరా! మంచి ఉద్యోగం సంపాదించావ్! ఇంకా నా డిగ్రీ పూర్తి కాలేదు. ఆస్తులున్నా డిగ్రీ అయినా చేయలేక పోయినందుకు బాధగా వుం"దన్నాడు. జీవిత సత్యం యిప్పటికయినా కాసింత వాడికి వంట బట్టినందుకు అభికి సంతోషం కలిగింది.

హరీష్ లైఫ్‌ని అందివచ్చిన మేరకు ఎంజాయ్ చేసే తత్వం. అందమైన భార్య, బంగళా, ఖరీదైన కార్లు వన్నాయతనికి. ట్రెక్కింగ్ చేయగలిగే దూరాలన్నీ ఏ.సి. కార్లలోనే జరిగేవి. దూరప్రదేశాలకు ఫ్లైట్‌లోనే వెళ్ళేవాడు. స్టార్ హోటళ్ళలో బస చేస్తూ తరచు విహారయాత్రలు చేసే హరీష్ అందరి జెలసీకి కారణమౌతూ వుండేవాడు. తన వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా వున్నదనే హరీష్ మాటల్లో ఎప్పుడూ ఆనందం ప్రస్ఫుటమయ్యేది కాదనీ, ఎంత వున్నా అతనికి సంతృప్తి జీవనం చేస్తున్న నేపథ్యం లేదనీ గ్రహించడానికి అభిజిత్‌కు ఎంతో సమయం పట్టలేదు. అంత సంపన్నతలోనూ హరీష్ భావదారిద్ర్యం అనుభవిస్తున్నాడని భార్య వసంతతో అంటూండేవాడు అభి: అప్పులేని వాడే అసలైన సంపన్నుడనీ, తృప్తి కలిగినవాడే నిజమైన భోగనీ అభి, అభిప్రాయం. భోగాలు, అనుభవిస్తున్న వర్తమానంలో ఆనందాన్నిస్తాయి. సుఖం కూడా అలవాటై పోయాక దాన్లో ఏ మాత్రం మజా వుండదు. బయటకొచ్చాక సుఖ, దుఃఖ అనే భేదం వుండు. వారివారి జ్ఞాపక పొరల్లో అనుభవాలు వుంటాయేమో గానీ నిర్దేశిత కష్టకాలంలో ధనికుడు, అధనికుడు ఒకే విధమయిన అనుభావాన్ని పొందుతారు గానీ, ధనికుని సౌఖ్యానుభవాల జ్ఞాపకాలు వర్తమానంలో అతనికే మాత్రం ఉపయోగపడదనేది అభి సైకాలజీ.

అంత సంపన్నతలోనూ హరీష్ భావదారిద్ర్యం అనుభవిస్తున్నాడని భార్య వసంతతో అంటూండేవాడు అభి. అప్పులేని వాడే అసలైన సంపన్నుడనీ, తృప్తి కలిగినవాడే నిజమైన భోగనీ అభి, అభిప్రాయం. భోగాలు, అనుభవిస్తున్న వర్తమానంలో ఆనందాన్నిస్తాయి. సుఖం కూడా అలవాటై పోయాక దాన్లో ఏ మాత్రం మజా వుండదు.

చెన్నయ్ సెంట్రల్‌లో పద్మావతి ఎక్స్‌ప్రెస్ కోసం వెయిట్ చేస్తున్నారు అభి, వసంత, పిల్లల, ట్రెయిను ప్లాట్‌ఫాంకి వచ్చేందుకు ఇంకా చాలా టైముంది. కాలక్షేపం కోసం ఓ వార్తా ప్రతిక తిరగేస్తున్నాడు అభి. ఓ వార్తా కథనం అతని దృష్టి నాకర్షించింది. ఓ ట్రెయిన్‌లో క్రితం రోజు జరిగిన అగ్ని ప్రమాదానికి సంబంధించిన వార్తాంశం అది. ప్రమాదం గురించి తెలుసుకున్నవారు క్షణం పాటు భయ భ్రాంతులవుతారు. బస్సు, రైలు, విమాన ప్రయాణాలు భీతిల్లజేస్తాయి. అయినా మామూలే. ఎవరూ ప్రయాణాలు ఆపుకోరు. మనుషులది ఓ వింత సైకాలజీ. ప్చ్! నిట్టూర్చాడు అభి. ఎవరి ఆయుర్దాయం ఎంతో, అంత్యం ఎక్కడో తెలియదు. తెలిస్తే మనిషి మనుగడే లేదు. భగవంతుని వింత నాటకంలో ఎవరూ కూడా తమవంతు పాత్ర పోషించడానికి ముందుకు రారు కూడానూ. ఎవరైనా మరణిస్తే అయ్యో పాపం! అంటారే గానీ తమ గతి కూడా ఓ రోజు అంతే అనే ధ్యాస వుండదు. మనిషికి. ఇదే వింతల్లో కెల్లా వింత! ఇలా సాగాయి అభి ఆలోచనలు. ఆలోచనా ప్రవాహంలో జలకాలాడుతున్న అభి మెత్తటి కర స్పర్శ తగలగానే వర్తమానంలోకి వచ్చాడు.

హరీష్, అభి బాతాఖానీలో పడ్డారు. సాధారణంగా హరీష్ చెన్నయ్ నుండి విజయవాడ ఫ్లైట్‌లోర వడతాడు. ఇవ్వాళ సునీత ఛేంజ్ కోసం ట్రెయిన్ ప్రిఫర్ చేసిందట. వారు ఏ.సి. బోగీలో రాజర్వేషను తీసుకున్నారు.

" ఓ.కే.రా! తర్వాత కలుద్దాం! అంటూ హరీష్ దంపతులు తమ కంపార్ట్‌మెంట్ వైపు నడిచారు. వారు అటు వెళ్ళగానే,ర " డబ్బున్న గర్వమండీ! నన్ను సునీత మాట వరసకైనా పలకరిచలేదని వాపోయినప్పుడు అభికి అందులో వింతేమీ అనిపించలేదు. ఈ సృష్టి ప్రారంభం నుంచి ధనిక, సామాన్య వర్గాల మధ్య ఆ మాత్రం ఎడం వుండనే వుందని అతడి అభిప్రాయం.

లయబద్ధంగా పద్మావతి ఎక్స్‌ప్రెస్ పట్టాలపై అవిశ్రాంత సైనికుడిలా పరుగెడుతోంది. అభిమిడిల్‌లో వుండగా, వసంత లోయర్ బెర్త్ పై పడుకొంది. చెయిన్ స్నాచర్స్ వుంటారని విండో షట్టర్స్ మూసెయ్యడంతో ఫ్యాన్ గాలి సరిపోక అభి నిద్ర పోలేదు. వసంత మగతగా నిద్రిస్తోంది. నీలిరంగు బెడ్‌లైట్ తలమునకలయ్యే పనితో యుద్ధం చేసి అలిసిపోయి సేదదీరుతున్న కార్మికుడిలా మసగ్గా వెలుగుతోంది. ఉన్నట్లుంది


ఒక్క కుదుపుతో ట్రెయిన్ ఆగింది. నిద్రా భంగమయిన పాసింజర్స్ మెలకువలోకి వచ్చారు. అభి విండో తెరచి చూశాడు. నిశ్శబ్ద నీరవ నిశీధిలో దూరపు బోగీల నుంచి ప్రయాణీకుల అరుపులు, ఆర్తనాదాలు అస్పష్టంగా వినిపిస్తున్నాయి. ఏ.సి. బోగీలో మంటలు సిబ్బంది మంటలార్పారు. ఎవరూ పెద్దగా క్షతగాత్రులు కాలేదు. ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగలేదనీ, రైలు తెల్లవారేదాకా బయలు దేరే అవకాశం వుండక పోవచ్చునన్నదీ భోగట్టా!

అభిజిత్ సేకరించిన సమాచార మేమంటే హరీష్, సునీత వాళ్ళు ప్రయాణిస్తున్న బోగీలోనే ప్రమాదం జరిగిందట. రైలు నిరవధికంగా ఆగిపోవటంతో అభి,వసంతలు - హరీష్, సునీత వున్న కంపార్ట్‌మెంట్ దగ్గరికి చేరుకున్నారు. బోగీ స్వల్పంగా తగలబడింది. కొందరికి చిన్న చితక గాయాలయ్యాయి. కొందరి లగేజీ కాలిపోయింది. కొందరిర బట్టలు ఫైర్‌కు గురవ్వగా ఎబ్బెట్టుగా వుంది వారి పరిస్థితి. పోతే హరీష్‌కు ఏమీ కాలేదు కానీ అతని శ్రీమతి సునీతకు చేతిపై స్వల్పంగా కాలిన గాయముంది. దగ్గర్లో వున్న గూడూరు ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అందించారు. హరీష్ ఓ ఇన్నో వాకారు మాట్లాడగా అందరూ అందులో ప్రయాణించి విజయవాడ చేరుకున్నారు. సునీత, వసంతో ఆప్యాయంగా మాట్లాడింది. హరీష్, అభితో హృదయ పూర్వకంగా మాట్లాడాడు.

సునీత తనతో బాగా మాట్లాడినందుకు యిప్పుడు వసంత హృదయం పరవశించింది. కేవలం డబ్బు మాత్రమే ఆనందానికి కొలబద్ద కాదనే అభి, వసంతతో అలెగ్జాండర్ ది గ్రేట్‌గా పిలువబడిన గ్రీకు చక్రవర్తి ఎన్నో రాజ్యాలను కొల్లగొట్టి సమస్త సౌఖ్యాలను అనుభవించి, చివరకు అనూహ్యంగా అనారోగ్యం పాలయినపుడు, అతని వైద్యులు కూడా ఏమీ చేయలేని స్థితిలో నిస్సహా యత ప్రకటించి అలెగ్జాండ రుకు ప్రాణదానం చేయలేక అశక్తులయినపుడు, ఆ చక్రవర్తి తన శవపేటికపై తన రిక్త హస్తాలు కనిపించే విధంగా పురవీధులలో ఊరేగించాలని కడసారి కోరిక కోరినపుడు, అంత చక్రవర్తి కూడా పోయే టప్పుడు రిక్తహస్తుడే కదా?! అని ఆశ్చర్యపోయారట ప్రజలు!!

ఈ ఉదంతం చెప్పిన అభితో వసంత, "నిజమే సుమా?! ఆ మధ్య ఓ సినీనటి 'నాకు వేసవిలో ఎయిర్ కండీషనర్ అక్కర లేదు. నేను ఊహామాత్రంగా శీతల సౌఖ్యాన్ని పొందగలను' అందట! అంది.

అతను "సుఖానుభవం శాశ్వతం కాదు. మనుషులు కష్టా ల్లోనే చేరువవుతారు. అయితే భావదారిద్ర్యం మాత్రం ఎవరికీ వుండ కూడదు." అన్నప్పుడు అతని చేతులను తన చేతుల్లోకి తీసుకొని ప్రేమాతిశయం ఉపపతిల్లగా సుతారంగా స్పర్శించి ముద్దాడింది.



# పరిమళ భరిత జీవనం



పూజా సమయంలో అగరువత్తులు వెలిగించగానే ఆ సుగంధానికి మెదడులోని వత్తిడి మాయమై ప్రశాంతంగా అనిపిస్తుంది. అలాగే కొన్ని ప్రత్యేక తైలాలను వినియోగించినప్పుడు ప్రశాంతతను, విశ్రాంతిని, ఉపశమనాన్ని పొందినట్టు అనిపిస్తుంది. దీనికి కారణం మెదడులో కదిలే భావతరంగాలపై కొన్ని ప్రధాన తైలాలు ప్రభావం చూపడం.

ఉదాహరణకు మల్లె, లావెండర్, నెరోలి, తులసి రోజ్‌మెరీ వంటి పెర్ఫ్యూముల పరిమళం ముక్కును తాకితే మస్తిష్కంలోని బీటా తరంగాలు అప్రమత్తస్థితిని పెంచుతాయి. శరీరాన్ని, మనస్సుని రిలాక్స్ చేసి ఉపశమనం కలిగించే కొన్ని ప్రధాన తైలాలు మెదడులో విశ్రాంతిని పెంచే ఆల్ఫా, తీటా బ్రెయిన్ వేవ్స్‌ని వృద్ధి చేయడం వలన ఆనందం కలుగుతుంది. మనకు ప్రశాంతంగా అనిపిస్తుంది. నిత్య జీవితంలో ఒత్తిడులను ఎదుర్కోవలంటే సుగంధ తైలం-అంటే సెంట్ కలిపిన గోరు వెచ్చని నీటితో స్నానం ఆచరిస్తే మంచి ఫలితం వస్తుంది. కొద్ది నిముషాలు శరీరాన్ని సగుంధ జలంలో తడపటం ద్వారా కలిగే అనుభూతి అద్భుతంగా వుంటుంది.

తరతరాలుగా చందన, కర్పూరం వంటి వివిధ తైలాలను పూజలో వినియోగిస్తారన్న విషయం తెలిసిందే. ప్రాణా యామ, ధ్యాన సాధనాలలో సుగంధ తైలాలు ఉపయోగపడతాయి. ఒత్తిడిని తగ్గించి, మనస్సుని తరంగాలు అప్ర మత్తస్థితిని పెంచుతాయి. శరీరాన్ని, మనస్సుని రిలాక్స్ చేసి ఉపశమనం కలిగించే కొన్ని ప్రధాన తైలాలు మెదడులో విశ్రాంతిని పెంచే ఆల్ఫా, తీటా బ్రెయిన్ వేవ్స్‌ని వృద్ధి చేయడం వలన ఆనందం కలుగుతుంది. మనకు ప్రశాంతంగా అనిపిస్తుంది.

నిత్య జీవితంలో ఒత్తిడులను ఎదుర్కోవాలంటే సుగంధ తైలం-అంటే సెంట్ కలిపిన గోరు వెచ్చని నీటితో స్నానం ఆచరిస్తే మంచి ఫలితం వస్తుంది. కొద్ది నిముషాలు శరీరాన్ని సుగంధ జలంతో తడపటం ద్వారా కలిగే అనుభూతి అద్భుతంగా వుంటుంది.

తరతరాలుగా చందన, కర్పూరవంటి వివిధ తైలాలను పూజలో వినియోగిస్తారన్న విషయం తెలిసిందే. ప్రాణా యామ, ధ్యాన సాధనాలలో సుగంధ తైలాలు ఉపయోగపడతాయి. ఒత్తిడిని తగ్గించి, మనస్సుని ప్రశాంతపరిచి, ఏకాగ్రతకు దోహదం చేస్తాయి.

సత్వర ఉపశమనం కోరుకునేవారికి ఫిస్ట్ వంటి పరిమళాలు తక్షణ పరిష్కారం. సీసాలలో భద్రపరిచిన ఎస్సెన్షియల్ ఆయిల్, నీటి మిశ్రమం ముఖానికి, శరీరానికి పట్టించడమే కాక, గదిలోను, పక్కబట్టలపై స్ప్రే చేస్తే వెంటనే రిలాక్స్ అవుతాయి. అంతేకాకుండా జీవితంలో సుఖంగా జీవిస్తున్న అనుభూతి ఆనందం ఈ పరిమళంతో బాటే మీ వెంట వుంటుంది.